

జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి

ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 17 : అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు పేదలకు లాభం చేకూర్చేలా ఉండాలని, గ్రామాలు, పట్టణాలను మరింత అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్ పాషా, మంగళంపల్లి కన్న, జేరిపోతుల వెంకన్న, రఘు, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను

అమలు చేస్తున్నాం..

ప్రతి నిరుపేదకు సంక్షేమ ఫలాలు, ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్

కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న విప్, ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్, చిత్రంలో ఎమ్మెల్యే మురళీనాయక్, కలెక్టర్, ఎస్పీ

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 17 : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రగతిపై మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అభయహస్తం హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నామన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వా రా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతో పాటు రూ.500 వంట గ్యాస్ సిలిండర్‌ను అందిస్తున్నామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200యూనిట్లలోపు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం శ్రీకారం చుట్టామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకూ రూ.2 లక్షల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. విద్యావ్యవస్థలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేసి విద్యను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని ఆకేరు, మున్నేరు, పాలేరు వాగులు పూర్తి స్థాయిలో ప్రవహించి జిల్లాలోని చెరువులు అన్ని మత్తడి పోశాయని, జిల్లా యంత్రాగం ప్రాణనష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోవత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

CHANGE OF NAME
I, the undersigned KORE SUBASH (New Name) Previously called KORE SUBHASH (Old Name) R/o H.No. 18-9-94/1, Kareemabad, Warangal Dist.-506002. T.S. India Solemnly Declare.

WANTED
★Doctor/Gynaecologist (DGO/MS), X-Ray Technician, Lab Technicians, PRO's, Staff Nurses, Receptionist to work in Multispeciality Hospital in Madikonda, Hanamkonda. Cell: 9951020366
NTW-314815

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పెద్దవంగర: ఉప్పరగూడెంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు



నర్సింహులపేట: సూర్యాపేట జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహానికి జరిగిన పాలాభిషేకంలో పాల్గొన్న ఖాజామియా

తెలంగాణ తల్లికి వందనం

పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం జిల్లాలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలకు వందనం చేస్తూ పాలాభిషేకం చేశాయి.

తొర్రూరు, సెప్టెంబర్ 17 : సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశానుసారం మంగళవారం పట్టణంలోని బస్టాండ్ ఎదుట గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామని, ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని అన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌తో పెట్టుకున్న వారెవరూ రాజకీయాల్లో బతికి బట్ట కట్టలేదనే విషయం రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కర్నె నాగరాజు, ధరావత్ జైసింగ్, మాజీ కో ఆప్షన్ సభ్యు లు ఎస్‌కే అంకూస్, కాలూనాయక్, శీలం లింగన్నగౌడ్, తూర్పాటి రవి, మన్నెం రాములు, రాయిశెట్టి వెంకన్న, మాజీ ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, జనార్దన్ రాజు, దామోదర్‌రెడ్డి, పినాకపాణి, పులి వెంకన్న, లేగల వెంకటరెడ్డి, వెంకన్న, రమేశ్‌నాయక్, బచ్చలి సోమన్న, మాలిక్, గుండాల రంజిత్, బీఆర్ఎస్ తొర్రూరు సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్రం రాజు పాల్గొన్నారు.

తెలంగాణ ఆత్మాభిమానంపై దెబ్బ

పెద్దవంగర, సెప్టెంబర్17 : తెలంగాణ ఉద్యమం చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలతో ఎలాంటి సంబంధం లేని రాజీవ్ విగ్రహాన్ని రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసి సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఆత్మాభిమానాన్ని దెబ్బ తీశారని బీఆర్ఎస్ నేతలు అన్నారు. మంగళవారం వారు ఉప్పరగూడెం గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల మనోభావాలకు విరుద్ధంగా సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పరోక్షంగా ఆయనను కూడా రేవంత్ అవమానించాడని అన్నారు. ఉమ్మడి పాలన ముగిసిన సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకున్నారని, అందుకు ప్రణాళిక కూడా పూర్తయిందన్నారు. ఎన్నికల కోడ్ రావడంతో విగ్రహ ఏర్పాటు ఆగిందన్నా రు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, దేవస్థాన మాజీ చైర్మ న్ రామచంద్రయ్యశర్మ, నేతలు సుధీర్, సమ్మయ్య, రఘు, శ్రీనివాస్, కృష్ణమూర్తి, పటేల్‌నాయక్, వెంకట్రామయ్య, గంగాధర్‌యాదవ్, రాము, షర్ఫొద్దీన్, బుజ్జమ్మ, సాయిలు, రవి, భిక్షపతి, హరీశ్‌యాదవ్, వేణుసాగర్ పాల్గొన్నారు.

తెలంగాణ తల్లిని అవమానించడమే..

నర్సింహులపేట, సెప్టెంబర్ 17 : తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణ తల్లిని అవమానించడమేనని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఎండీ ఖాజమియా అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు.

గంజాయి ముఠా అరెస్టు

- **16.330 కిలోలు స్వాధీనం**
- **ఇద్దరి అరెస్టు, పరారీలో ఒకరు**

గంజాయి ముఠా వివరాలు వెల్లడిస్తున్న సీఐ భూక్యా రాజేశ్, పక్కన ఎస్సై వంశీధర్

డోర్నకల్, సెప్టెంబర్ 17: ఒడిశాకు చెందిన గంజాయి ముఠాను మంగళవారం డోర్నకల్ పోలీసులు అరెస్టు చేశారు. డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ భూక్యా రాజేశ్ వివరాలను వెల్లడించారు. సీఐ కథనం ప్రకారం .. డోర్నకల్ పాత పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో సోమవారం ఉదయం ఎస్సై వంశీధర్, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరావు, కానిస్టేబుల్స్ సోమేశ్వర్, సైదులు పెట్రోలింగ్ చేస్తుండగా, ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకున్నారు. వారి వద్ద రెండు బ్యాగులు ఉన్నాయి. ఒడిశా రాష్ట్రానికి చెందిన రామ్‌శంకర్ పట్నాయక్ (బుడంబు గ్రామం, కబీ సజ్జా నగర్, గంజాం జిల్లా), కుమ్ముడ చంద్రప్రతాప్ (బద్దమపూరి గ్రామం, గంజాం జిల్లా)ను అదుపులోకి తీసుకున్నారు. ఇంకొకరు పరారీలో ఉన్నారు. వీరు ముగ్గురు చిన్ననాటి స్నేహితులు. సులభంగా డబ్బులు సంపాదించాలనే దురాశతో తక్కువ రేటుకు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్ర, పుణే, సూరత్, గుజరాత్ వంటి ప్రాంతాలకు రైళ్లలో తీసుకెళ్లి ఎక్కువ ధరకు అమ్ముతుంటారు. ముగ్గురు కలిసి కుమ్ముడు 16.330కిలోల గంజాయితో భువనేశ్వర్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో గుజరాత్‌కు బయలుదేరారు. కాగా, తనిఖీ చేస్తున్నారనే విషయం తెలుసుకొని, డోర్నకల్ రైల్వే స్టేషన్ దిగి పాత పోలీస్‌స్టేషన్ వైపు వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వారిలో ఇద్దరు గంజాయి బ్యాగులతో సహా పట్టుబడ్డారు. ఇద్దరిని అరెస్టు చేయగా, మరొకరు పరారీలో ఉన్నారు. 16.330 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.4,08,250 ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి గంజాయితో పాటు మూడు సెల్‌ఫోన్లు కూడా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బాధితులకు నిత్యావసరాల పంపిణీ

నెల్లికుదురు, సెప్టెంబర్ 17 : మండలంలోని రావిరాల గ్రామంలోని 200 వరద బాధిత కుటుంబాలు, శ్రీరామగిరి గ్రామానికి చెందిన 20 కుటుంబాలకు లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి పది రకాల నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ టీ సైన్, సీనియర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ బాలశౌరి, సురేశ్, కిరణ్ రెడ్డి, వీరాబాబు, రమేశ్ పాల్గొన్నారు.

చిన్నారికి సాయం

కురవి, సెప్టెంబర్ 17: కురవి మండలం నేరడ శివారు చంద్రుతండాకు చెందిన చిన్నారి మణికంఠ కుటుంబానికి కురవి గ్రామానికి చెందిన ఇన్‌స్టాగ్రామ్ యువకుడు రఘు మంగళవారం 25కిలోల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు తోటి స్నేహితుల సహకారంతో అందచేశారు. మణికంఠ తల్లి కరోనాతో మృతిచెందగా, ప్రస్తుతం అమ్మమ్మ కాలువిరిగి మంచాన పడింది. దీంతో మణికంఠ, చెల్లెలు (రెండు సంవత్సరాలు) ఆలనాపాలన చూసేవారు లేక ఇబ్బంది పడుతున్నారు. భగీరథలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేసే రఘు రెండు రోజుల క్రితం తండాకు వెళ్లి వారి ఇబ్బందిని చూసి తోటి స్నేహితుల సహాయంతో నిత్యావసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో కల్లెపు పవన్, గూడూరు సంతోష్, కార్తీక్, శరత్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: రావిరాలలో వరదబాధితులకు సరుకులు పంపిణీ చేస్తున్న లోడి సంస్థ బాధ్యులు

చెరువు కట్ట గండిని పూడ్చండి..

వృథాగా పోతున్న నీరు

కేసముద్రం, సెప్టెంబర్ 17: మండలంలోని ఉప్పరపల్లి ఊర చెరువు కట్టకు పడిన గండిని పూడ్చి నీటి వృథాను అరికట్టాలని రైతులు కోరారు. చెరువు కట్టకు పడిన గండిని మంగళవారం రైతులు పరిశీలించి మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్టకు గండి పడి నీరంతా వృథాగా పోతున్నా అధికారులు పూర్తి స్థాయిలో మరమ్మతు చేయలేదన్నారు. దీంతో పంటలకు నీరు ఉండే అవకాశం లేదన్నారు. అధికారులు స్పందించి మరమ్మతు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవుల ఐలయ్య, సుదగాని కృష్ణమూర్తి, పబ్బతి విజేందర్, కరుణాకర్, రవీందర్, ఎల్లబోయిన భద్రయ్య, సంతోష్, బండారు విజయ్ పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో తనిఖీలు

అటవీప్రాంతంలో చెట్లను పరిశీలిస్తున్న అధికారులు

గూడూరు, సెప్టెంబర్17 : గూడూరు రేంజ్ పరిధిలోని మట్టివాడ బీట్ పరిధిలోని అటవీప్రాంతంలో భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం మంగళవారం తనిఖీలు చేపట్టింది. డీఎఫ్‌వో కృష్ణమాచారి ఆధ్వర్యంలో బీట్ పరిధిలోని అడవిని, చెక్ డ్యాంలను, నీటి కుంటలు, వనరులను తనిఖీ చేసి నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో మధుసూదన్, సురేశ్, డీఆర్‌వో శ్రీనివాస్‌రెడ్డి, ఎఫ్ఎస్‌వో స్వప్న, ఎఫ్‌బీవో చాణక్య పాల్గొన్నారు.

భూ కబ్జాకు యత్నం

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన తండ్రి, కూతురు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 17 : తమ భూమిని కబ్జా చేశారని తండ్రి, కూతురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండల శివారులో మంగళవారం జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. మండలంలోని తూర్పుతండాకు చెందిన ఆంగోతు రాములుకు మూడు ఎకరాల పది గుంటల వ్యవసాయ భూమి ఉన్నది. అందులో మూడెకరాల భూమిని నాలుగేళ్ల క్రితం మాధవాపురానికి చెందిన నూకల రేణుకకు అమ్మారు. మిగతా పది గుంటల భూమి వారి వద్దే ఉన్నది. కాగా, రేణుక మొత్తం 3.10 ఎకరాల భూమిని తన పేరున పట్టా చేసుకున్నది. రెండు రోజుల క్రితం 10 గుంటల భూమిని దున్నడానికి వెళ్లగా రాములుపై దాడి చేసేందుకు ప్రయత్నించారు. దీంతో మనస్తాపం చెందిన రాములు పురుగుల మం దు తాగాడు. అతడి కూతురు జ్యోతి ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు.

సమస్యలను పరిష్కరించాలి

తొర్రూరు, సెప్టెంబర్ 17 : మోడల్ స్కూళ్లలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నాగమల్లయ్య అన్నారు. మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండల ప్రధాన కార్యదర్శి ఎండీ రఫీతో కలిసి మోడల్ స్కూల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులకు 010హెడ్ కింద జీతాలు ఇవ్వాలని, కారుణ్య నియామకాలు వర్తింపజేయాలన్నారు. నూతనంగా వచ్చిన ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, స్టాఫ్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పీ వెంకటయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఆర్పీ కవితకు ఆర్థిక సాయం

దంతాలపల్లి, సెప్టెంబర్ 17: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఖమ్మం జిల్లాలో ఉంటున్న సీఆర్పీ కవిత ఇంట్లోకి వరద చేరి విలువైన సామగ్రి, సర్టిఫికెట్లు, సరుకులు తడిసిముద్దయ్యాయి. ఆమెకు దంతాలపల్లిలోని టీఎస్‌యూటీఎఫ్ సంఘం నుంచి రూ.10,616, పెద్దముప్పారం హైస్కూల్ ఉపాధ్యాయులు రూ.10వేలు మొత్తం రూ.20,616 నగదును మంగళవారం మండల నోడల్ అధికారి శ్రీదేవి చేతుల మీదుగా కవితకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకు లు యాకూబ్, నాగమల్లయ్య, యాకయ్య, వంశీకృష్ణ, విజయ్, పార్వతి, రామారావు, చిరంజీవి, ఉపాధ్యాయులు శంకరయ్య, శ్రీనివాస్, మోహన్, సోమేశ్వర్‌రావు, సురేశ్‌బాబు, హర్షిత పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

ఇనుగుర్తి, సెప్టెంబర్ 17: మండలంలోని లాలూతండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం గుగులోత్ సురేష్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి సారిక, మాజీ ఉపసర్పంచ్ నరేందర్, మీటూనాయక్, టీచర్ వేణు పాల్గొన్నారు.

సంప్రదాయాలను పరిరక్షించాలి

నర్సింహులపేట: సంప్రదాయాల పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పాటించాలని తహసీల్దార్ నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మారుతినగర్‌లో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహం వద్ద ఆయన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కుమార్, విష్ణు, సందీప్, కార్తీక్, శ్రీను, వీరేశ్, మనోజ్ పాల్గొన్నారు.

మహిళలపై దాడులను అరికట్టాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 17 : మహిళలపై లైంగిక దాడులను అరికట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. అన్ని కార్యాలయాల్లో మహిళలకు భద్రత కల్పించాలని, ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సురేశ్, శ్రీను, భిక్షపతి, ఎల్లయ్య, విజయ్, రేణుక, ఉప్పలయ్య, ఐలేశ్ పాల్గొన్నారు.

కారు బోల్తా.. ఒకరికి గాయాలు

కేసముద్రం, సెప్టెంబర్ 17: మండలంలోని ఉప్పరపల్లి సమీపంలో కారు బోల్తా పడి ఒకరికి గాయాయ్యాయి. ఉప్పరపల్లికి చెందిన సోమ మోహన్‌రెడ్డి కారులో కేసముద్రం మండల కేంద్రానికి వస్తుండగా, ఎదురుగా వచ్చిన లారీ తప్పించే క్రమంలో కారు బోల్తా పడింది. మోహన్‌రెడ్డికి గాయాలు కాగా స్థానికులు దవాఖానలో చేర్పించారు.

దంతాలపల్లిలో ఒకరికి..

దంతాలపల్లి : రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడిన ఘటన మండలంలోని మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. వేములపల్లి గ్రామానికి చెందిన బైకాని మహేశ్ ద్విచక్రవాహనంపై మాటేడుకు వెళ్తుండగా, మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎదురుగా మరో బైక్ ఢీకొట్టింది. మహేశ్‌కు గాయాలు కాగా, కానిస్టేబుల్ శంకర్ తొర్రూరులోని దవాఖానకు తరలించారు.

మనస్తాపంతో యువతి ఆత్మహత్య

డోర్నకల్, సెప్టెంబర్ 17 : మనస్తాపంతో యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తోడేళ్లగూడెం గ్రామంలో మంగళవారం జరిగింది. ఏఎస్సై కథనం ప్రకారం.. తోడేళ్లగూడెం గ్రామానికి చెందిన పిట్టల కల్యాణి (21) డిగ్రీ వరకు చదువుకొని ఇంటి వద్దే ఉంటున్నది. నాలుగైదు పెళ్లి సంబంధాలు వచ్చినా కుదరలేదు. దీంతో మనస్తాపానికి గురైన కల్యాణి ఈ నెల 15న ఇంట్లో ఉన్న ఎలుకల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మం ఏరియా వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించి ఈ నెల 16న మృతి చెందింది. తండ్రి ఉపేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

'స్వచ్ఛతా హీ సేవ'ను విజయవంతం చేయాలి

తొర్రూరు, సెప్టెంబర్ 17 : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తొర్రూరు ఎంపీడీవో నర్సింగరావు కోరారు. మంగళవారం మండలంలోని నాంచారిమడూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరైన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో పూర్ణచందర్, ఏపీవో మధు, పంచాయతీ కార్యదర్శి సతీశ్ పాల్గొన్నారు.

ఐక్యంగా హక్కులను సాధించుకోవాలి

మరిపెడ, సెప్టెంబర్17 : కార్మికులు ఐక్యంగా ఉద్యమించి హక్కులను సాధించుకోవాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య అన్నారు. చిల్లంచర్ల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి కేటాయించిన నిధులను పాలక వర్గాలు దారి మళ్లించి కార్మికులకు అన్యాయం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దూడపాక ఉపేందర్, చిరంజీవి, వెంకట్, రాములు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడిగా సాయిబాబు

డోర్నకల్, సెప్టెంబర్ 17 : టీపీటీఎఫ్ డోర్నకల్ మండల సర్వసభ్య సమావేశం ముల్కలపల్లి జడ్పీహెచ్ పాఠశాలలో మంగళవారం జరిగింది. ఎన్నికల పరిశీలకుడు బొల్లం శ్రీనివాస్, సహాయ పరిశీలకుడు ఉప్పలయ్య పాల్గొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడిగా యాదండ్ల సాయిబాబు, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ పూలరాజును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పీ స్వామి, సురేందర్, లక్ష్మీనర్సయ్య, రజినీరాణి, అరుణాబాయి, హేమలత పాల్గొన్నారు.

సెల్ఫ్ డిఫెన్స్‌పై శిక్షణ

మహబూబాబాద్ రూరల్ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికల కోసం మూడు నెలలపాటు సెల్ఫ్‌డిఫెన్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీఈవో రాజేశ్వర్ మంగళవారం తెలిపారు. విద్యార్థులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తొర్రూరు: విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

ఘనంగా విశ్వకర్మ జయంతి

తొర్రూరు, సెప్టెంబర్ 17: డివిజన్ కేంద్రంలోని కంఠాయపాలెం రోడ్డులో విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించారు. విరాట్ విశ్వకర్మకు ప్రత్యేక పూజలు చేసి, పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సల్వోజు దేవేంద్రాచారి, నాయకులు అంజనాచారి, శ్రీనివాసాచారి, చంద్రశేఖరాచారి పాల్గొన్నారు.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు : మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పంచముఖ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వీరనార